క్లుప్తంగా

సీసీరోడ్లతో గ్రామాలకు కొత్తకళ



పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ చిట్టిబాబు

ధర్మపురి: సీసీరోడ్ల నిర్మాణంతో గ్రామాలు కొత్త కళను సంతరించుకుంటున్నాయని ఎంపీపీ ఎడ్ల చిట్టిబాబు అన్నారు. ఈ మేరకు మండలంలోని బుద్దేశ్‌పల్లె గ్రామంలో రూ.5లక్షలతో ఏర్పాటు చేస్తున్న సీసీరోడ్డు పనులను గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో సకల సౌకర్యాలు కల్పించడం కోసం మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రత్యేక చొరవతో గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అయ్యోరి రాజేశ్,వైస్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

గ్రామీణ యువతను ప్రోత్సహిస్తాం



మాట్లాడుతున్న గోలి మోహన్

కథలాపూర్: యువత చేతిలోనే దేశ భవిష్యత్ ఉందని, గ్రామీణ యువత ఉపాధి రంగాల్లో రాణించేలా ప్రోత్సహిస్తామని బీఆర్‌ఎస్ వేములవాడ నియోజకవర్గ నేత, ఆద్య గోలి ఫౌండేషన్ చైర్మన్ గోలి మోహన్ అన్నారు. ఈ మేరకు గురువారం మండలంలోని భూషణరావుపేట, కథలాపూర్, పోసానిపేట గ్రామాల్లో జరిగిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. కొందరు నేతలు ఎన్నికల స్వార్థం కోసం యువకులను వాడుకొని వదిలేస్తారని, యువత వారితో జాగ్రత్తగా ఉండాలని హితవుపలికారు. చదువుకున్న యువతకు మంచి ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో తమ సంస్థ తరఫున జాబ్‌మేళాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కూన సులోచన, నాయకులు గసికంటి వేణు, గడ్డం రాజేశ్వర్‌రెడ్డి, గడ్డం చిన్నారెడ్డి, ఏలేటి మారుతి, తిరుపతిరెడ్డి, సంజీవ్‌రెడ్డి, శంకర్ పాల్గొన్నారు.

అలరించిన వీడ్కోలు వేడుక



విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

కోరుట్ల: పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య–అనిల్ మాట్లాడుతూ శిశు మందిర్‌లో చదువుతో పాటు సంస్కారం లభిస్తుందన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎంఈవో గంగుల నరేశం, శిశుమందిర్ సమితి అధ్యక్షుడు వేముల ప్రభాకర్, కార్యదర్శి చెట్‌పెల్లి శంకర్, శిశుమందిర్ సమితి సభ్యులు, ఆచార్యులు పాల్గొన్నారు.

గ్రూప్–1 పేపర్ లీకేజీపై సీబీఐ విచారణ చేపట్టాలి



నిరసన తెలుపుతున్న నాయకులు

ఇబ్రహీంపట్నం: గ్రూప్–1 పేపర్ లీకేజీపై వెంటనే సీబీఐ విచారణ చేపట్టి నిరుద్యోగులను ఆదుకోవాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది పుప్పాల లింబాద్రి డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగులు సుమారు 30లక్షల మంది పోటీ పరీక్షలకు సిద్ధమవుతుండగా పేపర్ లీకేజీ కావడం విచారకరమని, సీబీఐతో విచారణ చేపట్టి నిరుద్యోగులకు అండగా ఉండాలని డిమాండ్ చేశారు. నిరాహార దీక్షకు టీజేఎస్ నాయకుడు కంతి మోహన్‌రెడ్డి సంఘీభావం తెలిపారు. నాయకులు గుజ్జెరి ప్రకాష్, బొబ్బిలి కిషోర్, బర్ల లక్ష్మణ్, గోపి, అనిల్, బత్తుల లక్ష్మన్, విజయ్, స్వేరో ప్రభాకర్, గంగాధర్, వెంకటేశ్, నరేశ్, సురేందర్, క్రాంతి, నర్సయ్య, మహేశ్, అజయ్, భూమేశ్వర్ పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల కల్యాణం



జగిత్యాలటౌన్: పట్టువస్త్రాలు తీసుకువస్తున్న ఎమ్మెల్యే సంజయ్ దంపతులు



కోరుట్ల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో..



మెట్‌పల్లి: రామాలయంలో కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



ఇబ్రహీంపట్నం: ఉత్సవమూర్తులను తీసుకొస్తున్న భక్తులు



రాయికల్: అయోధ్యలో సీతారాముల కల్యాణానికి హాజరైన భక్తులు



మల్లాపూర్: వాల్గొండ శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో..



కొండగట్టులో సీతారాముల కల్యాణం



సారంగాపూర్: దుబ్బరాజన్న ఆలయంలో..

జగిత్యాల జిల్లాలోని ఆలయాల్లో గురువారం శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వేదపండితులు కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా ఉత్సవ విగ్రహాలను ఆయా గ్రామాల్లోని ప్రధాన వీధుల గుండా ఊరేగించి, ప్రత్యేకంగా అలంకరించిన కల్యాణ వేదికలపైకి తీసుకొచ్చారు. – సాక్షి నెట్‌వర్క్



పెగడపల్లి: నామాపూర్‌లో..



కథలాపూర్: భూషణరావుపేటలో..



గొల్లపల్లి: కల్యాణం జరిపిస్తున్న అర్చకులు



జగిత్యాలరూరల్: పొరండ్లలో ఉత్సవ విగ్రహాల ఊరేగింపు

ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వ లక్ష్యం



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

కొడిమ్యాల: ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు గురువారం మండలంలోని నమిలికొండ గ్రామంలో పల్లె దవాఖానా భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రజల చెంతకే మెరుగైన వైద్యం అందించి ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. కార్పొరేట్ హాస్పిటల్లో రూ.లక్షలు ఖర్చు చేసే భారం తగ్గిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మేనేని స్వర్ణలత, జెడ్పీటీసీ పొనుగోటి ప్రశాంతి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పొనుగోటి కృష్ణారావు, సింగిల్ విండో చైర్మన్ రాజనర్సింగరావు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

వీర హనుమాన్ విజయయాత్రకు తరలిరండి



కరపత్రాలు పంపిణీ చేస్తున్న సభ్యులు

కథలాపూర్: ఏప్రిల్ 1న శనివారం కోరుట్లలో నిర్వహించే వీర హనుమాన్ విజయయాత్రకు ప్రజలు తరలిరావాలని కోరుట్ల బజరంగ్‌దళ్ సభ్యులు కోరారు. ఈ మేరకు గురువారం కథలాపూర్ మండలం చింతకుంట, సిరికొండ, పెగ్గెర్ల, తక్కళ్లపెల్లి, కథలాపూర్ గ్రామాల్లో వీర హనుమాన్ విజయయాత్ర కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కోరుట్ల, కథలాపూర్ మండలాల బజరంగ్‌దళ్ కార్యకర్తలు, హనుమాన్ దీక్షాపరులు తదితరులు పాల్గొన్నారు.

'ఎత్తిపోతల' మరమ్మతు పనులు ప్రారంభం



కొత్త మోటార్లను బిగిస్తున్న సిబ్బంది

సారంగాపూర్: బీర్‌పూర్ మండలంలో గోదావరి వెంట ఉన్న ఎత్తిపోతల పథకాలకు మరమ్మతు పనులను గురువారం నీటిపారుదలశాఖ అధికారులు ప్రారంభించారు. గడిచిన వర్షాకాలంలో గోదావరి ఉప్పొంగి భారీ ఎత్తున వరదలు రావడంతో గోదావరి వెంట ఉన్న మంగేళ, కమ్మునూర్, కొల్వాయి, రేకులపల్లి గ్రామ ఎత్తిపోతల పథకాలకు భారీ నష్టం జరిగింది. ప్రస్తుతం అధికారులు మరమ్మతు పనులను చేపట్టారు. కొల్వాయి–ఆరెపల్లి ఎత్తిపోతల పథకానికి రూ.99.80లక్షలు, రేకులపల్లి ఎత్తిపోతల పథకానికి రూ.71లక్షలు, కమ్మునూర్ రూ.58.90లక్షలు, మంగేళ ఎత్తిపోతల పథకానికి రూ.78.30లక్షలతో వివిధ ఏజెన్సీలకు మరమ్మతు పనులను అప్పగించారు. కాగా కొల్వాయి ఎత్తిపోతల పథకాల పనుల్లో మోటార్ల బిగింపు తదితర పనులు కొనసాగుతున్నాయి. డీఈ చక్రూనాయక్, ఎంపీటీసీ రంగు లక్ష్మణ్ ఉన్నారు.

అటెన్షన్ ప్లీజ్



కాంట్రాక్టర్ల పనులకు.. పంచాయతీ ట్రాక్టర్

సారంగాపూర్: గ్రామపంచాయతీల ట్రాక్టర్లు గ్రామపంచాయతీ పనులకు మాత్రమే వినియోగించాలన్న స్పష్టమైన నిబంధన ఉంది. కానీ సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లోని పలు గ్రామపంచాయతీలు తమ గ్రామపంచాయతీల ట్రాక్టర్లను, నీటి ట్యాంకర్లను ప్రైవేటు కాంట్రాక్టు పనులకు వినియోగిస్తున్నారని ఆరోపణలు వినవస్తున్నాయి. ఇటీవల ఆయా గ్రామపంచాయతీల పరిధిలో ప్రభుత్వం ఉపాధిహామీ నిధులతో మంజూరు చేసిన సీసీరోడ్డు పనులకు గ్రామపంచాయతీ ట్రాక్టర్, ట్యాంకర్లను వినియోగించారని స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

సంప్రదించాల్సిన అధికారి పేరు : శశికుమార్‌రెడ్డి, ఎంపీవో, సారంగాపూర్
ఫోన్ నంబర్: 79814 74716
ఎ.వెంకట రామకృష్ణరాజు, ఎంపీవో, బీర్‌పూర్, ఫోన్ నంబర్: 89858 91323

రాత్రివేళ త్రీఫేజ్ విద్యుత్ వేళలను మార్చండి

సారంగాపూర్: రాత్రివేళ ట వ్యవసాయానికి ఇచ్చే విద్యుత్ వేళల్లో మార్పు చేయాలని మండలంలోని రైతులు కోరుతున్నారు. వ్యవసాయానికి ఇచ్చే విద్యుత్ ప్రతిరోజూ అర్ధరాత్రి 12 గంటలకు వస్తోందని, ఈ సమయంలో రైతులు పొలాల వద్దకు వెళ్లడం సమస్యగా మారిందని అన్నదాతలు వాపోతున్నారు. ప్రస్తుతం విద్యుత్‌శాఖ అధికారులు మోటార్ల వద్ద అమర్చిన ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించాలని సూచించడంతో, చాలా మంది రైతులు ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించారు. దీంతో పొలాలకు నీరందించడానికి అర్ధరాత్రి 12 గంటల సమయంలో మోటార్లు పెట్టడానికి తప్పనిసరిగా పొలాల వద్దకు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. అర్ధరాత్రి 12 గంటలకు పొలాల వద్దకు వెళ్లడం చాలా సమస్యగా మారిందని, దీంతో పాటు రైతులు మోటార్లు ఆన్ చేసి తిరిగి ఇంటికి చేరేవరకు రాత్రి ఒంటిగంట అవుతోందన్నారు. గృహావసరాల కారణంగా సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఎక్కువ లోడు ఉంటుందని, లోడ్ తగ్గిన తర్వాత కనీసం రాత్రి 9 గంటలకు విద్యుత్ సరఫరా ఇచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు అధికారులను కోరుతున్నారు.



మూడు కిలోమీటర్లు.. పొర్లుదండాలు

రాయికల్: శ్రీరామనవమి సందర్భంగా మండలంలోని కట్కాపూర్ గ్రామానికి చెందిన కరబూజ చంద్రం అనే హనుమాన్ భక్తుడు గ్రామంలోని సీతారామస్వామి గుడి నుంచి గుట్టకాడి సీతారామస్వామి మందిరం వరకు సుమారు మూడు కిలోమీటర్ల మేర పొర్లుదండాలు పెట్టి తన మొక్కు చెల్లించాడు. రామనామ స్మరణతో ఆలయం మార్మోగింది. గురుస్వామి మాలెపు ఆంజనేయులు, రమేశ్, శ్రీను, వెంకటేశ్, రాజు, గంగాధర్ ఉన్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

ధర్మపురి: ప్రముఖ గుండె వైద్య నిపుణుడు డాక్టర్ కస్తూరి శ్రీధర్, కిమ్స్–సన్‌షైన్ ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మండలంలోని తిమ్మాపూర్ గండి హన్మండ్ల ఆలయం వద్ద గురువారం కస్తూరి నాగభూషణం నేతృత్వంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన వైద్యులు వైద్యపరీక్షలు చేశారు.

ఆయుష్మాన్ భారత్‌తో కార్పొరేట్ వైద్యసేవలు



రిజిస్ట్రేషన్ చేయిస్తున్న సత్యనారాయణగౌడ్

మల్లాపూర్: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్‌తో ప్రజలకు కార్పొరేట్ వైద్యసేవలు లభిస్తాయని బీజేపీ మండల అధ్యక్షుడు ముద్దం సత్యనారాయణగౌడ్ అన్నారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆయుష్మాన్ భారత్ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని గ్రామస్తులకు రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిరుపేదల కోసం ఆయుష్మాన్ భారత్ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా అమలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గోపిడి శ్రీనివాస్‌రెడ్డి, బీజేపీ జిల్లా కార్యదర్శి ఎర్ర లక్ష్మి, పట్టణ అధ్యక్షుడు లవంగ శివకుమార్, నాయకులు పుప్పాల మహేశ్, ఎర్ర రాజు, గుండా నరేందర్, పల్లికొండ నారాయణ పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారులు

సారంగాపూర్: మండలంలోని రేచపల్లి గ్రామం శ్రీజగన్నాథస్వామి ఆలయంలో శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. స్థానిక విబ్‌జియార్ పాఠశాల విద్యార్థులు శ్రీసీతారాములు, ఆంజనేయ, లక్ష్మణ వేషధారణలతో పాటు, లవకుశులు శ్రీసీతారాముల జీవిత చరిత్రను వివరించిన తీరు ఆహుతులను ఆకట్టుకుంది.